RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి195 పేజీలు 04 గురువారం01జనవరి2026

## చేసింది చెప్పుకోవడంలో వెనుకబడిపోయాం



మన సాక్షి గొంతుక డెస్క్ గత 20 ఏళ్లలో లేని అభివృద్ధి ఈ రెండేళ్లలో జరిగిందని ప్రజాక్షేత్రంలో నిలిచేది మనమేనన్నారు. అయితే పార్టీలో ముఖ్యనాయకులుగా ఉన్న వారు ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పడంలో వెనుకబడిపోయామనేది వాస్తవం అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకనైనా ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రతి గడపకుతీసుకువెళ్లాల్సిన, చెప్పుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు విడుదల..



మన సాక్షి గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిసెంబర్ నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, సరెండర్ లీవ్లు, జీపీఎఫ్, అడ్వాన్సుకు సంబంధించి పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయి. ఇవి దాదాపు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ క్రమంలోనే ఉద్యోగ సంఘాలు జూన్లో ఆందోళనకు సిద్ధమయ్యాయి. దీంతో ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున రిలీజ్ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. మొదటిసారిగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు రిలీజ్ చేసింది. అనంతరం ఆగస్టు నుంచి రూ.700 కోట్ల చొప్పున రిలీజ్ చేస్తూ వస్తోంది.

## ఉద్యమకారులకు భూమి ఇవ్వాలి

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల స్థలం ఇవ్వాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ లో మానకొండూర్ లో 5ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలతో కలిసి ఆక్రమించి జెండాలు పాతారు. గుడిసెలు వేశారు. వేసిన కొత్త గుడిసెల్లో ఉద్యమకారుల కుటుంబాలతో కలిసి పాలు కూడా పొంగించి వంటావార్పు నిర్వహించారు. ఈ సందరరేగా కవిత మాట్లాడుతూ పోరాటాల ద్వారా తెలంగాణ తెచ్చుకున్నాం అని.. అదే స్పూర్తితో ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చే వరకు పోరాడుతాం అన్నారు. అన్ని జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో ఇంటి స్థలాల కోసం ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు.








## వెయ్యికోట్లతో నూతన పరిశ్రమలు

మన సాక్షి గొంతుక డెస్క్ మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో వెయ్యి కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.ఇండస్ట్రియల్ పార్కులో మొత్తం 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో 36 పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇవి ప్రారంభమైతే 5 వేల మంది యువతకు తక్షణం ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. మరో నెల రోజుల్లోగా విద్యుత్తు సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ఎకరాకు 3 బస్తాల యూరియా



**మన సాక్షి గొంతుక డెస్క్** యూరియా పంపిణీలో పారదర్శకత పెంచడానికి... అలానే అక్రమాలకు చెక్ పెట్టడం కోసం... ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందేలా 'ఫెర్టిలైజర్ యాప్'ను వ్యవసాయశాఖ ప్రవేశపెట్టింది. దీని కోసం పైలెట్ ప్రాజెక్ట్గా ముందుగా ఐదు జిల్లాల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించారు. నల్లగొండ, ఆదిలాబాద్, పెద్దపల్లి, జనగామా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 82,059 మంది రైతులు ఈ యాప్ ద్వారా 2,01,789 యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.

## అంగన్వాడీల్లో పిల్లలకు అల్పాహారం





మన సాక్షి గొంతుక డెస్క్ నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరయించారు.రాష్ట్రంలోని అంగన్వాడీల నుంచే వీటిని ప్రారంభించాలని ఆయన యోచిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాలు, గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లోని అంగన్వాడీలను నాలుగు విభాగాలుగా వర్గీకరించాలంటూ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. పిల్లల్లోని పోషకాహార లోపం, రక్తహీనత తదితర రుగ్మతలను గుర్తించి, భౌగోళిక ప్రాంతాలకు అనుగుణంగా అంగన్వాడీల్లో పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖకు సూచించారు. ఇప్పటి వరకు ఆయా కేంద్రాల్లో ఉదయం పూట పాలు, ఇతర తినుబండారాలనే పిల్లలకు ఇచ్చేవారు. ఇప్పుడు కొత్త స్కీమ్ ప్రారంభమైతే ఉప్మా, కిచిడీ, కోడిగుడ్డుతో చేసిన అల్పాహారాలను అందించాలని ముఖ్యమంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులకు సూచించినట్టు సమాచారం.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ,మహిళ సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులు, మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు తాము ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రజలంతా ఆనందంతో, ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**మండల ప్రజలకు చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంవారు మాట్లాడుతుప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం సరికొత్త ఆలోచనలు,ఆశయాలు,లక్ష్యాల తో ముందుకు సాగాలని,ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.గతాన్ని సమీక్షించుకుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని,ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలనికోరుకున్నారు.విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని,వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సారాధ్యంలో మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా ఉండి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేదామని పిలుపునిచ్చారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గణపురం నాగేష్



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** నూతన సంవత్సర సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందరికి గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ నూతన సంవత్సర 2026 శు భాకాంక్షలు తెలియజేశారు .గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగ మించి, కొత్త సంవత్సరం శాంతి, సౌభాగ్యం, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండి ఉండాలని,వారి జీవితాల్లో ఆనందం పెరగాలని,, కాంగ్రెస్ ప్రభుత్వంలో జనగామ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విజయాలు, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల సంక్షేమ పథకాల నిధి అని అన్నారు. మరోసారి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# వంగ సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** వంగ సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి అని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న,వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ అన్నారు.వివిఎస్ఆర్ నగర్ ప్రధాత వంగ సుదర్శన్ రెడ్డి జయంతి పులమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ వి.ఎస్.ఆర్ నగర్ ప్రధాత గూడు లేని ఎంతోమందికి నిరుపేదలకు గూడు ప్రసాదించిన మహోన్నతమైన వ్యక్తి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ వంగ సుదర్శన్ రెడ్డి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ మీరూ మా మధ్యలో లేకపోయినప్పటికీ మీ యొక్క ఆశయాలను స్ఫూర్తి గాతీసుకొని తీసుకొని ముందుకెళ్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు

# కాంతారావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 31 హైదరాబాద్ కూకట్ పల్లి బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు కాంతారావు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా మోర్చా నాయకురాలు కేంసారం రూప ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రజల్లో మమేకమై పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతూ ముందుకు సాగాలని ఆమె అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ఆమె ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవున్ని కోరుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి నర్సిరెడ్డి రమేష్ పద్మారావు కేంసారం రూప శివారంజిని అభినవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# గోపాల్ నగర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం రమేష్..

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** గోపాల్ నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం రమేష్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రధాన ధ్యేయమని అన్నారు. మన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ పేరబోయినకళ్యాణిపరుశురాములు, ఉప సర్పంచ్ చింతల కరా?కర్ సారధ్యంలో గోపాల్ నగర్ గ్రామం ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వ నిధుల కోసం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడి సాధించుకుందామని మరోసారి ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

# బత్తిని రాధకు బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్ ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానం



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 31 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన బత్తిని రాధకు లూసియానా యూనివర్సిటీ అధికారులు ఆమె చేసిన సేవలు గుర్తించి బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్ ఇంటర్నేషనల్ అవార్డు ను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందించారు ఈ అవార్డును అందించిన అధికారులకు రాధ కృతజ్ఞతలు తెలిపారు ఆమెకు బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్ ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల పలువురు అభినందించారు

# గొల్లపెల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎకగ్రీవంగా ఎన్నికైన దాసరి తిరుపతి గౌడ్



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 31 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా బుధవారం మండల సర్పంచులు అందరూ కలిసి చిల్వకోడూర్ గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దాసరి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ నన్ను చిల్వకోడూరు గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకి ధన్యవాదాలు తెలుపుతూ,గౌరవ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్,అండదండలతో మండలంలోని నాతోటి సర్పంచుల సహకారంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,రాబోవు రోజుల్లో సర్పంచులకు ఉన్నటువంటి ఎ సమస్యలను అయినా గౌరవ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం...



తొర్రూర్ డిసెంబర్ 31. బుధవారం తొరూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆరవ వార్డు ముఖ్య నాయకుల సన్నాక సమావేశం ఆరవ వార్డు అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు ఇన్చార్జి, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పాల్గొని మట్లాడుతూ..గౌరవ శ్రీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో తొర్రూరు ఆరవ వార్డులో అనేక అభివృధి సంక్షేమ పథకాలు అందినయై అని తెలిపారు.200 డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు మంజూరు చేసి పెదలకు ఇచ్చిన ఘనత వారికి దక్కుతుంది అని అన్నారు. స్మశాన వాటిక, సీసీ రోడ్స్, సైడ్ డ్రైనేజ్, విద్యుత్, ముత్యాలమ్మ గుడికి సీసీ రోడ్స్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, పనులు చేయంచిన ఘనత మన నాయకుడు దయాకర్ రావు గారిదే అన్ని తెలిపారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, శ్రీరాం సుధీర్,తొర్రూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, వార్డు కార్యదర్శి అరుణ్ కుమార్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనంనేని శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి,సర్పంచ్ గూగులోతు పటేల్ నాయక్,మాజీ సర్పంచ్లు బానోతు సోమ్లా నాయక్, జటోతు సురేష్,మంగళపల్లి నాగరాజు, మంగళపల్లి వినయ్ కుమార్ గారే యాకయ్య,చిలుక మల్లేష్,మంగళపల్లిఎల్లయ్య,అర్వపల్లి,మంగళపెల్లి సోమయ్య,గుడెల్లి దయాకర్,యం సుధాకర్, జి మల్లేష్, బందు యాకయ్య, రాయిశెట్టి యాకేందర్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## మధిర కోర్టులో 2026 న్యాయవాదుల డైరీ మరియు
# క్యాలెండర్ ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర కోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు పి విష? వర్ధన్ రెడ్డి రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీని మధిర కోర్టు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి దీప్తి వేముల ఘనంగా ఆవిష్కరించారు. అదేవిధంగా ఐలు రూపొందించిన పాకెట్ క్యాలెండర్ ను కూడా ఆవిష్కరించారు.ఈ సందరరేగా జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ న్యాయవాదుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ డైరీ న్యాయవ ృత్తిలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.న్యాయవాదులకు అవసరమైన చట్టపరమైన సమాచారం,ముఖ్యమైన నోట్స్కు అనుకూలంగా ఈ డైరీ ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర కోర్టుకు చెందిన పలువురు స్థానిక న్యాయవాదులు,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 4నిమిషాలలో నిండు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ వెంకటేష్, హెూంగార్డు నరసింహులు





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి నుండి కోళ్ల పడకల్ వెళ్లే మార్గంలో.. కొత్తపేట గ్రామానికి చెందిన గడ్డమీది కుమార్ సూసైడ్ చేసుకుంటున్న అని 100 నెంబర్ కి ఫోన్ చేయడంతో.. అప్రమత్తమైనా మహేశ్వరం పోలీస్ సిబ్బంది పెట్రోల్ మొబైల్ లో 4 నిమిషాలలో ఘటన స్థలానికి చేరుకొని నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది వివరాలలోకెళ్తే.. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గడ్డమీది కుమార్, అత్తగారి ఊరు అయినటువంటి గట్టుపల్లి గ్రామానికి రావడం జరిగింది అత్తగారు ఇంట్లో తిట్టుకోవడంతో మన వేదనకు గురై సూసైడ్ చేసుకోవడానికి వెళ్ళినట్టుగా బాధితుడు తెలియజేశాడు. బాధితుడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు సమస్య గురించి వివరించి గొడవ పడకుండా ఉండాలని తెలియజేశారు నిండు ప్రాణానికి కాపాడిన మహేశ్వరం కానిస్టేబుల్ వెంకటేష్, హెూంగార్డు నరసింహులను గ్రామస్తులు అభినందించారు



## నాగిరెడ్డిపల్లి రైతులతో జిల్లా కలెక్టర్ కి వదిపత్రం
# అందజేసిన నడుకుడ శివ

( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31:) **రంగారెడ్డి** జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులు.. మహేశ్వరం నియోజకవర్గ కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ ఆధ్వర్యంలో..రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిశారు నాగిరెడ్డిపల్లి గ్రామంలో భూములను.. టీజీఐసి స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో నష్టపోతున్న రైతులకు తగ్గిన నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ ను కోరారు దీనికి సంబంధించిన వినతి పత్రాన్ని కలెక్టర్కు అందజేశారు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మిద్దె శ్రీకాంత్ రెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొండూరు గణేష్ యూత్ అధ్యక్షులు నడికుడ కార్తీక్ నాగిరెడ్డిపల్లి రైతులు మరియు నడికుడి బిక్షపతి కాట్రవ చక్ర కేతవత్ మూల్యా సౌర్య రతన్ తదితరులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన స్విట్జర్ ల్యాండ్ భక్తులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): స్విట్జర్లాండ్ కు చెందిన భక్తులు హిందూ మతంలోకి మారి తమ పేర్లను పార్వతమ్మ, శివయ్యగా మార్చుకున్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన ఈ ఆలయం ఎంతో అదుతేంగా ఉందని కితాబిచ్చారు. భక్తులు వారితో సెల్ఫీలు దిగి ముచ్చటపడ్డారు. ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్31తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన భార్య హత్య కేసులో నిందితుడికి జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ గారు జీవిత ఖైదు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ.డి. వి. శ్రీనివాస రావు తెలిపారు.వివరాల్లోకి వెళితే, దండు లక్ష్మి భర్త సాయిలు వారికి నలుగురు కుమార్తెలు కలరు. పెద్ద కుమార్తె నాగరాణిని వెంకటాయిపల్లి గ్రామం, తూప్రాన్ మండలానికి చెందిన ఊసంగళ్ల చంద్రంకు సుమారు 23 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. నాగరాణిచంద్రం దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు కలరు.వివాహమైనప్పటి నుంచి చంద్రం తన భార్య నాగరాణితో డబ్బుల విషయమై తరచూ గొడవలు పడుతూ, శారీరకంగా మరియు మానసికంగా వేధించేవాడు. “నువ్వు చస్తే బాగుంటుంది” అంటూ దూషిస్తూ కొట్టేవాడు. ఈ విషయమై పెద్దల సమక్షంలో అనేకసార్లు పంచాయతీలు జరిగినప్పటికీ, చంద్రం తన ప్రవర్తన మార్చుకోక, ఎప్పటికైనా నాగరాణిని చంపుతానని బెదిరించేవాడు.తేదీ 27-08-2021 రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో డబ్బుల విషయంలో మరోసారి గొడవపడి, చంపాలనే ఉద్దేశ్యంతో నాగరాణి శరీరంపై కొట్టి, గొంతు పిసికినాడు. తీవ్ర గాయాలైన నాగరాణిని చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా జనరల్ హాస్పిటల్కు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించగా నాగరాణి మ ృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లు స్వామి గౌడ్, శ్రీధర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలు సేకరించారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రంగా క ృష? సాక్షులను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టారు.పూర్తి సాక్షాధారాలను పరిశీలించిన జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ గారు నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధించరాని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వెంకటేష్, లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ నాగరాజు సహకరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు క ృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు



# ఘనంగా మంద అనన్య పుట్టినరోజు వేడుక

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీ చెందిన మన సాక్షి గుంతక న్యూస్ రిపోర్టర్ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ - రామలక్ష్మి దంపతుల ముద్దుల కుమార్తె మంద అనన్య జన్మదిన వేడుకలను కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాతయ్య నాయనమ్మ మంద ప్రకాష్ రావు-యశోద,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిత్రులు బిపి నాయక్,మరీదు గురుదత్తు గౌడ్ టిఆర్ఎస్ సిపిఎం పార్టీ వార్డు మెంబర్లు అంతోటి సునీత అంతోటి శ్రీను,ఉప్పర శ్రీను ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం,ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ అంతోటి రవి ప్రసాద్ తోటపల్లి జయరాజు, మంద నగేష్ లక్ష్మి పెద్దమ్మలు పెదనాన్నలు బాబాయిలు పిన్నమ్మలు అన్నయ్యలు అక్కలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ నిర్వహించిన అడ్వైజరి మీటింగ్ ను బైకాట్ చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 31 సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ అనకట్‌కు 4.05 టీఎంసీ నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, ఇరిగేషన్ శాఖ నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది. రైతుల ప్రస్తుత సాగు అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని తక్షణమే నీటి విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేయడం జరిగింది. ఒకవేళ వెంటనే నీటి విడుదల చేయని పక్షంలో, సాగు చేయలేక నష్టపోయే రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున నష్టం పరిహారం చెల్లించాలని కూడా స్పష్టంగా కోరడం జరిగింది.అనంతరం రైతులతో కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా విని, నీటి విడుదలతో పాటు పరిహారం అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి అంటూ డిమాండ్ చేస్తూ, ఇరిగేషన్ శాఖ నిర్వహించిన అడ్వైజరీ మీటింగ్‌ను బహిష్కరించడం (బాయ్‌కాట్ చేయడం) జరిగింది.రైతుల హక్కుల పరిరక్షణ కోసం, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించే వరకు మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ సందరరేగా స్పష్టం చేయడం జరిగింది



## కోలన్ గూడా గ్రామ సర్పంచి గా ప్రమాణ స్వీకారం
# గోరికల బీరప్ప

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలన్ గూడా గ్రామ సర్పంచ్ గా గోరికల బీరప్ప బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు... గ్రామ సర్పంచ్ బీరప్ప మాట్లాడుతూ.. 22వ తారీఖున చేయవలసిన ప్రమాణస్వీకారం.. అయ్యప్ప మాలలో ఉన్న కారణంగా ఆరోజు ప్రమాణస్వీకారం చేయడం వీలు కాలేదు అదేరోజు ఉపసర్పంచ్ గా బండ వేణు, తోపాటు వార్డు సభ్యులు ఆధర్ల కవిత, ఆధర్ల సుహాసిని, ఆధార్ వెంకటేష్, బండ జగన్, ఆదరణ శ్రీకాంత్, బండ విజయ,రాసూరి జ్యోతి, ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుమ్మడవెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ పాల్గొని.. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులందరినీ సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చిక్కిరి శ్రీకాంత్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31:) రంగారెడ్డి జిల్లా... (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో.. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల తో పాటు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో.. ఉండాలని తెలియజేస్తూ.. ఈ యొక్క కొత్త సంవత్సరం నుండి ప్రతి ఒక్కరూ ఏ రంగంలో ముందుకు వెళ్లాలన్న ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరి పట్ల ఉండాలని ఆకాంక్షిస్తూ... మన తెలుగు రాష్ట్రాలలో జరుపుకునే పండుగ ముఖ్యంగా ఉగాది పండుగ.. పంచాంగం ప్రకారం గా మనకి క్యాలెండర్లో సైతం నూతన పంచాంగం తో పాటు ఏర్పడుతుంది కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరూ యొక్క ఇంగ్లీష్ పండుగను కాకుండా మన తెలుగు సంప్రదాయమైనటువంటి ఉగాది పండుగను జరుపుకోవాలని తెలియజేస్తూ ఈ యొక్క సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ యొక్క సందర్భంగా చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం పరితపించిన తలారీ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర : పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు జననేతగా ఖ్యాతిపొందారని,అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే మహబూబాద్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు.బుధవారం మహబూబాద్ సిపిఐ మాజీ సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరావు 13వ వర్ధంతి వేడుకలు దెందుకూరు గ్రామంలో అయన స్మారక స్థూపం వద్ద ఘనంగా జరిగాయి.ముందుగా నేతలు వెంకటేశ్వరరావు స్మారక స్థూపానికి నేతల పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో మందడపు రాణి,తోట రామాంజనేయులు మాట్లాడారు.సిపిఐ వందేళ్ళ పూర్తి చేసుకున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురద ృష్టకరమని అందులో తలారి వెంకటేశ్వరరావు ఒకరిని అన్నారు.తలారి వెంకటేశ్వరరావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో జన్మించి మొదటి నుండి ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం వెంకటేశ్వరరావు చేసిన క ృషి మరవలేనిది అన్నారు. తలారి మహబూబాద్ లో పనిచేస్తూ రోజుల్లో ఆయనతో కలిసి అనేక రాష్ట్రస్థాయి ఉద్యమ,భూ పోరాటాల్లో పాల్గొన్నామని తెలిపారు. పేదల కోసం ఖమ్మం మహబూబాద్ జిల్లాలో వెంకటేశ్వరరావు చేసిన క ృషి అజరామరమైంది అని కొనియాడారు.ఆయన్ని ఆదర్శంగా తీసుకొని మహబూబాద్ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు.ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించి,కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను మరింత పెంచారన్నారు.ఆయన సేవలకు గుర్తుగా మహబూబాద్ లో తలారి వెంకటేశ్వరరావు నగర్ గా ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,పరుచూరి రాము,మచ్చ వెంకటేశ్వరరావు,సిపిఎం నేత రామ నరసయ్య,జల్లా బ్రహ్మం,పున్నవెల్లి అప్పారావు,తలారి రమేష్, దయామని,తలారి ఏడుకొండలు,కరుణమ్మ, ఉద్దండు,నాగేంద్రమ్మ, కోటమ్మ,సుధా,నంద్రు పుల్లారావు,తలారి మహేష్ శిరీష,రమణ,తదితరులు పాల్గొన్నారు.



### పిఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ నంది వనపర్తి పాఠశాలలో

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకె భారత్ శ్రేతా భారత్ లో భాగంగా హర్యానా వంటకాల స్టాల్ లను ఏర్పాటు చేసి వారి వస్త్ర ధారణలో విద్యార్థులు అలరించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ రకాలైన ఆహార పదార్థాలు తయారు చేసి స్టాల్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు , కేఎఫ్సీ చికెన్, హైదరాబాద్ బిర్యానీ, డబల్ కా మీఠ, జొన్నరొట్టె, చికెన్ ఫ్రై, పులిహోర, మంచురియా, ఆలుఫ్రై, నువ్వుల లడ్డులు వంటి వంటలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ శాస్త్రి మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలతో విద్యార్థులలో ఉన్న దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొదించవచ్చున్నారు. నేటి ఆధునిక ఆహారపుఅలవాట్లతో సతమతమవుతున్న సందర్భేలో పౌష్టికాహారం పట్ల అవగాహన పెంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రమావత్ కిషన్, వెంకట్ రెడ్డి ,పద్మశ్రీ,, పద్మ లత, వెంకటేశం, అరుణ , శ్రీనివాస్, నాగా లక్ష్మి , విజయ లక్ష్మి, అండాలు, శాంతా కుమారి, అనూష , లీలా మరియు విద్యార్థులు పాల్గొన్నారు

### రామగుండం ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర స్వర?కార సంఘం నాయకులు



గోదావరిఖని పట్టణం .మన సాక్షి.గొంతుక స్వర?కారుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా గొంతెత్తిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మణికొండలోని నివాసంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్వర?కార సంఘం నాయకులు కలిసి క ృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచీకరణ, కార్పొరేటీకరణ ప్రభావంతో వ ృత్తులు కోల్పోయి ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ ద ృష్టికి తీసుకువచ్చినందుకు సంఘం రాష్ట్రగొంతిక అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి ఎమ్మెల్యే క ృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని విశ్వకర్మలను ఆదుకోవాలని వారు కోరారు.ఈ సందర్భేగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తాను చిన్ననాటి నుంచి విశ్వకర్మ కుటుంబాలతో కలిసి పెరిగానని, వారి కష్టాలు తనకు దగ్గరగా తెలుసని తెలిపారు. ఒకప్పుడు వెలుగొందిన విశ్వబ్రాహ్మణ జాతి నేడు కార్పొరేటీకరణతో సంక్షోభంలోకి వెళ్లిందన్న ఆవేదనతోనే అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. సభానంతరం ముఖ్యమంత్రి మాట్లాడగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర?కార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి, ప్రధాన కార్యదర్శి చెవురి వెంకటస్వామి, కార్యదర్శి సతీష్ చారి, సలహాదారులు, సహాయక కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలపై పోలీసుల

## హెచ్చరిక - చేర్యాల సీఐ ఎల్ శ్రీను



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సోషల్ మీడియా వేదికగా ఎవరైనా సరే ఇతరులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలన్నారు. వ్యక్తిగత జీవితాలపై దాడులు, అభ్యంతరకర పోస్టులు, ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ చట్టాలు, ఐటీ యాక్ట్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడే అంశాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మకుండా, అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేయకూడదు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని చేర్యాల సీఐ ఎల్ శ్రీను కోరారు.

## బిజెపి పార్టీ నుండి గొల్లూరు శ్రీశైలం సస్పెండ్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన గొల్లూరి శ్రీశైలం బిజెపి పార్టీలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షునిగా ఉండి ఈ మధ్య జరిగిన పంచాయతీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకుగాను పార్టీ సాధారణ సభ్యత్వం రద్దు చేస్తూ మరియు పార్టీ నుండి పూర్తిగా సస్పెండ్ చేస్తున్నట్లుగా.. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యదీష్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు

### నటుడు శివాజీ హీరోయిన్ల వస్త్రాధారణపై చేసిన

## వ్యాఖ్యలు సమర్ధనీయమే



గోదావరిఖని పట్టణం. మన. సాక్షి .గొంతుక. –దాసరి స్వప్న మహేష్., (జాతీయ స్థాయి సామాజిక కార్యకర్త )నటుడు శివాజీ సినిమా హీరోయిన్ల వస్త్రాధారణ గురించి చేసిన వ్యాఖ్యలు సమర్ధనీయమైనవని ప్రముఖ జాతీయ స్థాయి సామాజిక కార్యకర్త, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పరాక్రే ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు దాసరి. స్వప్న మహేష్ అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి వన్నె తెచ్చేది చీర కట్టు అని, పూర్వం అమ్మమ్మలు, నాన్నమ్మలు, అక్కలు, మేనత్తలు ఆడపిల్ల ఎలా ఉండాలో, ఎలా వస్త్రాధారణ కట్టు, బొట్టు గురించి చెప్తుండేవారు.అలాగే ఆడ పిల్లలు వినేవారు.కాని ఎప్పుడైతే ప్రాచాత్య సంస్కృతికి ని సినిమాల ద్వారా చూసి మోడ్రన్ అని విదేశీ వస్త్రాధారణకు అలవాటు పడి పొట్టి పొట్టి వస్త్రాలు వేసుకొని అసభ్యకరంగా ఉంటున్నారని, అదేదో స్టైల్ అని ట్రెండ్ అని కల్చర్ అని భారతీయ సంస్కృతి ని చెడగొట్టుతున్నారని వాపోయారు.ఒక్క భారతీయ పౌరుడిగా నటుడు శివాజీ కొంతమంది మహిళల వస్త్రాధారణ పురుషులకు చాలా ఇబ్బంది కలిగించేలాగా చాలా అసభ్యకరంగా ఉండటం వల్లన వారే ఇబ్బందులకు గురికావడం తో పాటు చులకన భావానికి గురిఅవుతున్నారని దానిని గుర్తించి వస్త్రాధారణ లో మార్పులు రావాలి అనడం సమంజసమేనని నటుడు శివాజీ వ్యాఖ్యలను సమర్ధించారు. భారతీయ సాంస్కృతి పరంగా స్త్రీ ని అమ్మ వారి రూపంగా, ప్రక ృతితో పోల్చి ఆరాధించే సంస్కృతి మనదని గుర్తు చేసిన శివాజీకి సెల్యూట్ చేస్తూ ఆయనకు మద్దతు ఇస్తూ దాసరి. స్వప్న మహేష్ బుధవారం వారి అభిప్రాయాన్ని వెల్లడించారు.

### బోనకల్ జగ్గయ్యపేట రోడ్డులో పెట్రోల్ బంక్

## సమీపంలో బొగ్గు లారీ బోల్తా

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని బోనకల్--జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై బొగ్గుతో వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బోల్తా పడింది.లారీ రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. క్రేన్ సహాయంతో లారీని తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ప్రమాదంలో ఎవరికీ ప్రాణహాని జరగలేదని అధికారులు తెలిపారు.అయితే బొగ్గు రోడ్డుపై చెల్లాచెదురుగా పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
లారీ బోల్తా పడడానికి కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.ట్రాఫిక్ సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.





## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరీంనగర్: ఈ నూతన సంవత్సరంలో అన్ని రంగాలలో అభివ ృద్ధి జరిగి తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య ఒక ప్రకటనలో కోరారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీల ఏన్నికలలో నూతనంగా ఏన్నికైన వార్డు సభ్యులు,ఉప సర్పంచులు,సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటు మంచి సుపరిపాలన అందించాల్సిన బాధ్యత వారి పై ఉన్నదన్నారు.రాష్ట్ర ప్రజలకు,నూతన వార్డుసభ్యులు,ఉప-సర్పంచులు,సర్పంచులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు పాత్రికేయమిత్రులకు ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సినియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య తెలిపారు.



## గొర్రెల మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వాడాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తూలె కలాన్ గ్రామంలో గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులను వాడాలని గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి, అశోక్ వైద్య అధికారి ఆనంద్ రెడ్డి అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులు జీవాల పెంపకం దారులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్, జక్కుల అర్చన వెంకటేష్, హనుమండ్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కె బీరప్ప, సిబ్బంది సదానందం, గోపాలమిత్ర జగన్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గం మల్లేశం మృతి పట్ల నివాళులర్పించిన ప్రముఖులు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీడీ టేకేదార్ స్వర్గం మల్లేశం (60) మంగళవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. ఆయన మ ృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బుధవారం రాజకీయ పార్టీల ప్రముఖులు, జర్నలిస్టులు, పద్మశాలి సంఘం నాయకులు పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మ ృతునికి భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. నివాళు లర్పించిన వారిలో ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, ప్రముఖులు జర్నలిస్టులు తుంగ పవన్ కుమార్, అందే అశోక్, అందే నాని బాబు, అనుముల నర్సిరెడ్డి, పల్లె కనకయ్య, జంబుల వెంకట్ రెడ్డి, నర్సింగరావు, బాలరాజు,హైమద్, అంజయ్య,భాస్కర్, శేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## కొండగట్టులో జాతీయ రహదారిపై మట్టి,ఇసుక తొలగింపు

మన సాక్షి/ మల్యాల, ప్రతినిధి ఎన్, శ్రీనివాస్,మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టు ప్రధాన రహదారిపై ఇసుక, మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు, భారీ వాహనాల రాకపోకల కారణంగా రహదారిపై పెద్ద ఎత్తున మట్టి పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారి ఇబ్బంది పడుతున్న వాహనదారులు. ఈ నేపథ్యంలో బుధవారం ముత్యంపేట గ్రామం 4వ వార్డు సభ్యులు నాగులపేట వనిత సంజీవ్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ సహాయంతో రహదారిపై పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించే పనులు చేపట్టారు. దీంతో పలువురు వారిని అభినందించారు.

## టాలెంట్ స్కూల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు డిసెంబర్ 31 మెదక్ జిల్లా చేగుంట స్థానిక శ్రీ క ృష?వేణి పాఠశాలలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ సంస్కృతిక న ృత్యాలతో అలరించారు. అలాగే పాఠశాల యొక్క క్యాలెండర్ను చేగుంట పట్టణ సర్పంచ్ శ్రీమతి సంద్రుగు స్రవంతి సతీష్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ ద్యావ రేణుక లింగమూర్తి, మాట్లాడుతూ,ప్లాస్టిక్ రహితంగా పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాఠశాలను పూర్తిగా ప్లాస్టిక్ రహిత పాఠశాలగా మార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పులబోయిన నాగరాజు,ఉపాధ్యాయ బ ృందం విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 31 మెదక్ జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు గత కొన్ని నెలలుగా మెదక్ జిల్లాలో నేరాలను భారీగా అదుపులోకి తీసుకొచ్చిన మెదక్ జిల్లా పోలీస్ యంత్రాంగం మెదక్ జిల్లాకి ఎస్పీగా డివి శ్రీనివాసరావు బాధ్యతలు తీసుకున్న నాటినుండి నేటి వరకు రెండు మర్డర్ కేసులను సవాలుగా తీసుకొని అనతి కాలంలోనే కేసులను చేదించి మెదక్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి జిల్లా ప్రజలు అధికారులు గర్వించదగ్గ సేవలు అందించారన్నారు పంచాయతీ ఎన్నికల్లో జిల్లా పోలీసులు విధుల్లో అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి గత సంవత్సర కాలం నుండి ఇప్పటివరకు నేర నియంత్రణకు బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎస్పీకి మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు మనసాక్షి జిల్లా బ్యూరో రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులకు సాయిల్ హెల్త్ కార్డ్, మట్టి నమూన అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: తెలంగాణ ప్రభుత్వం చేర్యాల మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ కార్డ్, మట్టి నమూనా సేకరణ సంబంధించి అవగాహన సదస్సు బుధవారం రోజు ఓరెంటేషన్ ప్రోగ్రామ్ టీఎస్ డబ్ల్యూఆర్ఐఈఎస్ ముస్త్యాల, టీజీఎంఐఎస్ రెసిడెన్షియల్ స్కూల్ చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో గల రెండు రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు సాయిల్ హెల్త్ కార్డ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 80 శాతం ప్రజలు రైతు కుటుంబం నుండి వచ్చిన విద్యార్థులు ఉండటంతో వ్యవసాయానికి సంబంధించిన పిల్లలకు ఈ సాయి హెల్త్ కార్డు ఉపయోగం, సాయిల్ హెల్త్ ఏ విధంగా కాపాడుకోవాలి,సాయిల్ హెల్త్ కార్డు ద్వారా ఎరువులు ఏ విధంగా వాడాలి, వాతావరణ సమతుల్యత, మట్టి ప్రాముఖ్యత వివరించారు. అధిక ఎరువుల నివారించుట కొరకు విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనక్షేత్రము తోర్నాల నుండి డాక్టర్ పల్లవి, స్థానిక వ్యవసాయ డివిజన్ అధికారి రాధిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, విస్తరణ అధికారులు రవళి ప్రవీణ్, కుమార్, సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల దెబ్బ కేంద్ర ప్రభుత్వనికి తగలాలి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 31 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ "అఖిల పక్ష పార్టీలు " సామాజిక ఉద్యమ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పలువురు నేతలు మాట్లాడారు వారిలో
మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అనేది చరిత్రాత్మకం. దీన్ని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
ఏదైనా చేయాలంటే చట్టబద్ధత చేయాలి. అది లేకుండా 86 శాతం బీసీలు గెలవడం శు భపరిణామం. దీనికి కారణం ఐక్యమత్యం. ఇధి చాలా అవసరం
ఉద్యమాలతో చైతన్యం వచ్చింది. ఈ ఉద్యమం ఇలాగే కొనసాగాలి. ఏ మాత్రం అలసత్వం గా ఉన్నా ఈ వేడి చల్లారి పోతుంది కాబట్టి ఈ బీసీ ఉద్యమం ఇలాగే కొనసాగాలిపార్లమెంటులో బిల్లు పెడితే తప్ప మరో మార్గం లేదు. ఇది జాతీయ స్థాయిలో జరగాలి. రాష్ట్ర స్థాయిలో మనం చాలా మాట్లాడొచ్చు. కానీ ఉద్యమం సెగ ఢిల్లీకి తాకాలని విజ్ఞప్తి చేశారుఎంత ఉద్యమం చేస్తే ప్రజల్లో అంత చైతన్యం వస్తుంది.
అసెంబ్లీలో అన్ని పార్టీలు కలిసి 42 శాతం ఇవ్వాలని తీర్మానం చేసినా సాధ్యం కాలేదు ఇది పార్లమెంటులో పాస్ కావాల్సిందే. అందుకోసం నిరాశ పడాల్సిన అవసరం లేదు. జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడూ పెట్టినా మనం సిద్ధంగా ఉండాలి. మన ప్రజలను జాగరూకులను చేయాలిజిల్లా మండల స్థాయిలో సమావేశాలు పెట్టండి నేను వస్తా ఇంకా చిన్న సంఘాలు ఉన్న కలుపుకుని ఉద్యమం బలంగా చేయాలిప్రధాని వద్దకు వెళ్లేందుకు నేను కూడా ప్రయత్నం చేస్తాను ప్రధానికి కూడా సామాజిక న్యాయం అంటే ఇష్టం. ఏ రకంగా వెళ్ళాలో సాధన చేయాలిఉద్యమం పడుకో కూడదు అందుకోసం నిరంతర ఉద్యమం కొనసాగాలి. ప్రజల్లో వచ్చిన చైతన్యాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అందుకు అన్ని కుల, బీసీ సంఘాలతో కలసి సభ పెట్టీ పిలుపు నివ్వండి అప్పుడు ప్రభుత్వాలు దిగివస్తాయి. మన ఉద్యమాలు ప్రభుత్వాలకు సెగ తగిలేలా ఉండాలి. అలాగే
శాసన మండలి భారాస పక్ష నేత మాజీ స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ మన డిమాండ్ ప్రభుత్వానికి తాటాకు చప్పుళ్లు లాగా ఉన్నాయి.
కాంగ్రెస్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు రా బోతున్నాయి ప్రభుత్వం మధ్య వర్తి గా వీహెచ్( వి హనుమంతరావు)ను ముందు పెట్టారు
దేశంలో 78 ఏళ్లు మరణశాసనం రాశారు తప్ప సంక్షేమం కాదప్రజలు కేంద్రంగా వారి తో వెళితే ఏ పార్టీ అయినా లో ఉన్నా ఒత్తిడికి తలవంచక తప్పదుబీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఈ రెండ్ టేబుల్ సమావేశాలు క్రియాశీలంగా మారాయి. బీసీల ఉద్యమంలోనూ అదే కీలకం కాబోతోందికామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ విస్త ృతంగా మారింది బీసీల వార్త లేకుండా ఏ రోజు పత్రిక లు లేవు సర్పంచ్ ఎలక్షన్లలో5373 మంది బీసీలు గెలిచి చరిత్ర స ృష్టించాం. 86 శాతం మంది సర్పంచులు కాగలిగాం. మిగతా అందరూ కలిసి 14 శాతం అయ్యారు. ఆది మన నిరంతర పోరాటం వల్ల 14 శాతానికి పరిమితం చేశాం
బీసీ సమాజం ఓటు ద్వారా మన లక్ష్యాన్ని చేరుకొని తదుపరి ఎమ్మెల్యే, సీఎం సీటు లక్ష్యంగా కావాలి బీసీల్లో కసి పెరిగింది. ఆకలి దాహానికి ఓర్చి పోరాటంలో ఉంటున్నారుకుల గణన చేయమని సుప్రింకోర్టు ద్వారా అఫిడిట్ ఇచ్చిన కేంద్రం మన పోరాటంతో దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు అంగీకరించిందిఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టొద్దు అని ఎన్ని సమావేశాల్లో మొత్తుకున్న మొన్న అసెంబ్లీలో భాజపా నుండి మహేశ్వర్ రెడ్డి, భారాస నుండి హరీష్ రావులు దమ్ముంటే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు ఇది ఎవరి స్వార్థం కోసందానికి %ఎఎ% కూడా స్పందింది అసంబ్లి లో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇది ఎంతవరకు సమంజసంఅన్ని పార్టీలు ఒక్కటే. ఒకవేళ అసెంబ్లీలో నిర?యం తీసుకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం.తెలంగాణ అన్ని పార్టీల సహకారంతో తెలంగాణ తెచ్చుకుంది 42 శాతం బీసీ బిల్లు కు కూడా తమ భారాస పార్టీ సిద్ధంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలను గెలిపించుకుని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అంతకుముందుధర్నా చౌక్ లో భారీ బహిరంగ సభ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి. అని వారు అన్నారు.



# పేదల ఇళ్లకు భరోసా ఇచ్చిన హైడ్రా కమిషనర్ రంగనాథ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 31 హైదరాబాద్ నగరంలోని గాజులరామారం విలేజ్ సర్వేనెంబర్ 307 లో గల ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారికి హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ భరోసా ఇచ్చారు ఇప్పటికే నివాసముతున్న పేదల ఇండ్లను ఖాళీ చేయించమని స్పష్టం చేశారు పేదల ఇండ్లను మినహాయించి మిగిలిన ప్రభుత్వ భూమిని కాపాడుతామని రంగనాథ్ స్పష్టం చేశారు. వదంతులు నమ్మవద్దని పేదలు ఆందోళన చెంద వద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేద ప్రజలకు సూచించారు.



# పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం



మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్మల్యాల మండలం కొండగట్టు సత్రం భూమి పూజ కోసం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనవరి 3న కొండగట్టు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఈవో శ్రీకాంతరావు , ఆర్టీవో , డిఎస్పీ , సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు బుధవారం సమగ్రంగా పరిశీలించారు.పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, అధికారులు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు. అన్ని శాఖల సమన్వయంతో పర్యటన విజయవంతంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు నూతన సంవత్స వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు తో కలిసి స్కూల్ కరెస్పాండెంట్ బి.అంజన బాబు కేక్ కట్ చేసి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన న ృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.బి అంజన బాబు మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సంవత్సరం,కొత్త లక్ష్యాలతో,కొత్త ఆశయాల తో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో డైరెక్టర్ చందు,ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

# సొంత నిధులతో బోరు వేయించిన టంగటూరు ఒకటవ వార్డు సభ్యురాలు శమంత జంగయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకరపల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామంలోని ఒకటవ వార్డులో నీటి కొరత తీవ్రంగా ఉన్నది. వార్డులో నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి వార్డు సభ్యురాలు ద ృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక వార్డు మెంబర్ శమంత జంగయ్య తన సొంత నిధులతో బుధవారం రాత్రి బోరు వేయించారు. నీటి కొరతను తీర్చినందుకుగాను ప్రజలు వార్డు సభ్యురాలికి క ృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తలారి శ్రీనివాస్, చాకలి జంగయ్య, చాకలి కిష్టయ్య, చాకలి బుచ్చయ్య, కావలి మల్లేశం పాల్గొన్నారు